క్లుప్తంగా

నేడు వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లిలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను శనివారం ప్రారంభించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కౌన్సిలర్ గద్దల రూతమ్మ శుక్రవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య ప్రారంభిస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మెగా కంటి వైద్యశిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పామిడి: స్థానిక భావసార క్షత్రియ కల్యాణ మంటపంలో శుక్రవారం పామిడి లయన్స్‌క్లబ్, బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం జరిగింది. ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు మనిషా 126 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 61 మందిని శస్త్ర చికిత్సకు ఎంపికచేశారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, ఉపాధ్యక్షుడు పీసే జయరాంరావు, కార్యదర్శి రఘువీర్, జిల్లా చైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోషన్ జమీర్, శివప్రకాష్, డైరెక్టర్లు పీసే సహాస్‌కుమార్, కిరణ్, సురేష్‌బాబు, కవి నారాయణమూర్తి, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా చెక్కు అందజేత



మృతుడి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా చెక్కు అందిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: పులగుట్టపల్లి చిన్నతండాకు చెందిన వాల్మీకి నాగేంద్ర కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి రూ.5 లక్షల వైఎస్సార్ బీమా చెక్కు అందజేశారు. గ్రామానికి చెందిన నాగేంద్ర అనే వ్యక్తి పొలం పనులకు వెళ్లి మోటర్ ఆన్‌చేసే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై గత నెల 7న మృతిచెందాడు. ఎమ్మెల్యే వైవీఆర్ ఆదేశాల మేరకు యువనేత మంజునాథరెడ్డి అధికారులతో మాట్లాడి వైఎస్సార్ బీమా మంజూరుకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం రూ.5 లక్షల బీమా మంజూరు చేయడంతో శుక్రవారం ఎమ్మెల్యే చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. విద్యుత్ శాఖ నుంచి మరో రూ.7 లక్షల వరకూ అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్ ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

గార్లదిన్నె: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు గ్రామ సచివాలయం–1 పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించారు. సూపర్‌వైజర్ పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. ఏఎన్ ఎంలు భాగ్యమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది న్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం రోటరీపురంలోని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో టోస్ట్ మాస్టర్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ సదస్సు రాయలసీమ జిల్లాల్లో మొట్ట మొదటి సారిగా నిర్వహించారు. బెంగళూరు, హైదరాబాద్ నుంచి 20 ఐటీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని వారు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడాపోటీలు



విజేతలతో గేట్స్ యాజమాన్యం

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. అండర్–14, 17 బాల బాలికల విభాగాల్లో 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గేట్స్ యాజమాన్యం మెడల్స్ ప్రదానం చేసింది. పీఈటీ పుష్పరాజ్, గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వీకే వాణి, ఎండీ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సురయ, పీఈటీలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే 'జగనన్న ఆరోగ్య సురక్ష'

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: ప్రజారోగ్యం కోసమే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గన్నెవారిపల్లి కాలనీలో అధికారులు, వైద్యులు, సచివాలయ సిబ్బందితో కలసి కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 వరకు వలంటీర్లు సర్వే, ఆపై ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య వివరాలు సేకరిస్తారన్నారు. అవసరమైన వారికి ఈ నెల 30 నుంచి అక్టోబర్ 25 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక శిబిరాల్లో ఉచితంగా వైద్యం అందిస్తారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలనీ వాసులకు సూచించారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, వైద్యాధికారి, స్పెషలాఫీసర్ శ్రీనివాసుల రెడ్డి, వైద్యులు సుమన్, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ సరస్వతి, జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీటీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఉచితం వైద్య సేవలు అందిస్తారని ఎంపీడీఓ నిర్మలాకుమారి తెలిపారు. శుక్రవారం శింగనమలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. వలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య వివరాలు నమోదు ప్రారంభించారు. ఈనెల 15 నుంచి 30 వరకూ ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాల ఆరోగ్య వివరాలు నమోదు చేయాలన్నారు. వచ్చే నెలలో ప్రతి సచివాలయం పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, మందులు అందిస్తామన్నారు. తహసీల్దార్ ఈశ్వరమ్మ, సర్పంచ్ నాగమునెమ్మ, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

పుట్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను శుక్రవారం ఎంపీడీఓ యోగానందరెడ్డి, వైద్యాధికారి శ్రీవాణి పరిశీలించారు. తక్కళ్లపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష గురించి వారు ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. సర్పంచ్ మహేశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గార్లదిన్నె: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని నిర్ణయించిందని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షపై వలంటీర్లు చేపట్టిన ఇంటింటా సర్వేను ఆమె పరిశీలించారు.

గ్రామ స్వరాజ్యమే జగనన్న ధ్యేయం



నాయనపల్లిలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల: గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె నాయనపల్లిలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, ఆర్బీకే, నడిమిదొడ్డిలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్, ఆర్బీకే, చామలూరులో ఆర్బీకే, బొందలవాడలోని రైతు భరోసా కేంద్రాల భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో దేశంలోనే సరికొత్త విప్లవానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలికారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతన్నలకు అండగా నిలిచారన్నారు. గ్రామాల్లోనే వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా వైద్యం, మందులు ఇవ్వటంతో పాటు వైద్యులు దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందిస్తారన్నారు. అభివృద్ధి, సంక్షేమాలను సమానంగా చూస్తూ ప్రజలకు న్యాయం చేసే ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. దేశంలో ఎక్కడా కూడా పేదలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందలేదన్నారు. పేదల కష్టాలను తెలుసుకున్న జగనన్న వారి అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య, ఎంపీటీసీ పుష్పలత, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, కో ఆప్షన్ షాబీరా, నాయకులు మునిరెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగలింగారెడ్డి, కిష్ట, కొనంకి రంగయ్య, కపాడం రాజు, భూసి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు పూర్తి చేయండి



ఈక్రాప్ నమోదును పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి రఘునాథరెడ్డి

గుంతకల్లు రూరల్ / పామిడి : ఉద్యాన రైతులకు సంబంధించి పంట నమోదు పూర్తి చేయాలని జిల్లా ఉద్యాన అధికారి బీ.రఘునాథరెడ్డి సిబ్బందికి సూచించారు. ఉద్యాన అధికారి మిత్రవింద మాధవితో కలిసి శుక్రవారం ఆయన గుంతకల్లు మండలం అయ్యవారుపల్లి, నాగసముద్రంలో ఉద్యాన పంటల ఈక్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంట నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి తెలియజేశారు. ఈక్రాఫ్ బుకింగ్‌ను పరిశీలించే సమయంలో పంటలను చీనీ, దానిమ్మ పంటలను పరిశీలించిన ఆయన పంటల సాగులో తీసుకోవాల్సిన మెలకువలను వివరించారు. అనంతరం ఖాదర్‌పేట, పామిడిలోని కలెక్షన్ సెంటర్లను పరిశీలించారు. రూ.15 లక్షలతో రైతు మహిళా సంఘం ఆధ్వర్యంలో ఖాదర్‌పేటలో నిర్మిస్తున్న కలెక్షన్ సెంటర్ నిర్మాణంపై ఆరా తీశారు.

గార్లదిన్నె: ఖరీఫ్ లో పంటలు సాగు చేసిన రైతులందరూ ఖచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలని ఏడీఏ రవి సూచించారు. శుక్రవారం ఇల్లూరు, కల్లూరు, కే అగ్రహారం, కనంపల్లిలో ఈక్రాప్ బుకింగ్‌ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఏడీ మాట్లాడుతూ పంట నమోదు చేయించుకోని రైతులు పట్టాదారు పాసుపుస్తకం, 1బీ, ఆధార్ కార్డుతో ఆర్బీకేల్లో 3 రోజుల్లో ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. ఏఓ సోమశేఖర్ ఉన్నారు.

రాష్ట్రంలో జగనన్న జనరంజక పాలన



ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని, అందుకే జనమంతా వైఎస్ జగన్ వెంట నడుస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం 20వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు నాలుగేళ్లలో అందించిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హత ఉంటే చాలు పథకాలు ఇంటికే నడిచి వస్తున్నాయన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అందుకే సీఎం వైఎస్.జగన్‌కు ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఏ ఎన్నికల్లోనైనా అండగా నిలుస్తూ అపూర్వ విజయాన్ని అందిస్తున్నారన్నారు. చంద్రబాబు సర్కార్ సాగించిన దోపిడీలు అన్ని ఇన్నీ కావన్నారు. రైతులను, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేయకుండా అక్కచెల్లెమ్మలను మోసం చేసిన చంద్రబాబు వారిని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత, కౌన్సిలర్ రఫీ, నాయకులు కొనుదుల సురేష్‌రెడ్డి, ముక్కా శ్రీకాంత్ రెడ్డి, నటరాజ్, పేరం అమర్‌నాథ్‌రెడ్డి, విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు



సమస్యలను తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

పెద్దపప్పూరు: నవరత్నాల పథకాల ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం చిక్కేపల్లిలో ఆయన పర్యటించి గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 99 శాతం హామీలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎటువంటి సమస్య ఉన్నా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య)వైస్ ఎంపీపీ పప్పక కళావతి, సర్పంచు దివ్య, కోఆప్షన్ సభ్యుడు హాజీ వలి, సీనియర్ నాయకులు చిక్కేపల్లి రామేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంతలపల్లిలో గ్రామసభ

యల్లనూరు: దంతలపల్లి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచు నాగమహేశ్వరరెడ్డి అధ్యక్షతన సామాజిక తనిఖీపై గ్రామసభ నిర్వహించారు. డీఆర్పీ సురేష్ గ్రామంలో ఎన్ని వర్కులు, ఎంత మంది కూలీలకు పనులు కల్పించారు, ఎంత నిధులను ఖర్చు పెట్టారని చదివి వినిపించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఏపీఓ షబ్బీర్‌బాషా, టీఏ అదిల్, కంప్యూటర్ ఆపరేటర్ గిరి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

తాడిపత్రి అర్బన్: స్థానిక యల్లనూరు రోడ్డులోని 20 వార్డులో శనివారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. గంగాదేవిపల్లిలో గ్రామ సచివాలయం, ఆర్బీకే భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఘనంగా ఇంజినీర్స్ డే



విశ్వేశ్వరయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

తాడిపత్రి అర్బన్: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం టెక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్స్‌డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈవి.సుబ్బారెడ్డి విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వీసీలు నైరుతిరెడ్డి, మైమూన్

గుంతకల్లుటౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ తెలిపారు. శుక్రవారం ఎస్‌జేపీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడతాయని చెప్పారు. నియోజకవర్గం స్థాయి పోటీల్లో బాలబాలికలు సత్తాను చాటాలన్నారు. కౌన్సిలర్ మహాలక్ష్మి, పాఠశాల హెచ్ఎం భూపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ టి.తబిత, పీడీలు వేణుగోపాల్, జ్యోతి, మాజీ కౌన్సిలర్ రంగన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

పీ కొత్తపల్లిలో పట్టపగలు చోరీ



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

పామిడి: పామిడి కొత్తపల్లిలో సుబ్బిరెడ్డి ఇంట్లో శుక్రవారం పట్టపగలే చోరీ జరిగింది. వివరాలు. సుబ్బిరెడ్డి ఉదయాన్నే వ్యవసాయ పనులకు కుటుంబంతో కలిసి వెళ్లాడు. తిరిగి 9 గంటలకు తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం తెరచి ఉండడంతో లోపలకు వెళ్లగా బీరువా తీసి ఉన్నట్లు గమనించాడు. బీరువాలో పరిశీలించగా 5 తులాల బంగారు నగలు, రూ.50 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం క్లూస్ టీమ్ చోరీ స్థలంలో ఆధారాలు సేకరించింది.

గుత్తి కోట సందర్శన

గుత్తి : చారిత్రాక గుత్తి కోటను శుక్రవారం గేట్స్ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు దాదాపు 500 మంది సందర్శించారు. ఈ సందర్భంగా కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, కోట గైడ్ రమేష్ విద్యార్థులకు కోట చరిత్ర, గొప్పతనాన్ని వివరించారు.

ఆదర్శప్రాయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య



విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

● గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: ఆదర్శప్రాయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇంజినీర్స్‌డే సందర్భంగా లైసెన్సుడ్ టెక్నికల్ పర్సనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంజినీర్ రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య నవభారత నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్నో ప్రతిష్టాత్మకమైన నీటి ప్రాజెక్టులు, తిరుమల ఘాట్‌రోడ్డు వంటి నిర్మాణాలు సుసాధ్యం చేసిన ఘనత విశ్వేశ్వరయ్యకే దక్కుతుందని చెప్పారు. అనంతరం పలువురు ఎల్‌టీపీలు, ప్లానింగ్ సెక్రటరీలను అసోసియేషన్ తరఫున సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవానీ, వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, కమిషనర్ మల్లికార్జున ఎల్‌టీపీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాము, పట్టణాధ్యక్షుడు ఇసాక్, ఉపాధ్యక్షుడు రఘు, కార్యదర్శి రాజశేఖర్, సహాయ కార్యదర్శి నవీన్, సీనియర్ ఇంజినీర్లు అబ్దుల్ హఫీజ్, రవిశేఖర్, ఎర్రిస్వామి, శాలమ్ రాజు, శంకర్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, మున్సిపల్ టీపీఎస్ అబ్దుల్‌సత్తార్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీ, వివిధ విభాగాల అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, లైసెన్సుడు ఇంజినీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

గుంతకల్లుటౌన్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సూచించారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గుంతకల్లు మండల పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులతడకలను సవరణ చేయించడంతో పాటు దొంగ ఓట్లను తీసివేయించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు. నాలుగేళ్లలో జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బాబూ ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టీడీపీ చేస్తున్న మోసాలు, స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు అవినీతి, ఎల్లోమీడియా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, ఎంపీపీ మాధవి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్.మోహన్, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజనేయులు, పార్టీ పోలింగ్‌బూత్ కమిటీ మండల కన్వీనర్ పి.రాము, పట్టణ కన్వీనర్ మౌలా, సింగిల్‌విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గోవింద్‌నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మోహన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలతో పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



గణేష్ ఉత్సవాలపై అధికారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ మునివేలు

తాడిపత్రి అర్బన్: మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని తహసీల్దార్ మునివేలు ప్రజలను కోరారు. వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్, మున్సిపల్, ట్రాన్స్‌కో, అగ్నిమాపక శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకునేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళదామన్నారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని అర్బన్ సీఐ హమీద్‌ఖాన్, యాడికి సీఐ శంకర్‌రెడ్డిని కోరారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి, డీఈ వెంకటసుబ్బయ్య, ట్రాన్స్‌కో ఏఈలు ఉదయ్‌భాస్కర్, వీరాంజనేయులు, అగ్నిమాపకశాఖా అధికారి రామయ్య పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని కాన్ఫరెన్స్ హాలులో బీజేపీ, వీహెచ్‌పీ, వినాయక మండపాల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ హమీద్‌ఖాన్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. తహసీల్దార్ మునివేలు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: వినాయక చవితి నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం తాడిపత్రి మునిపల్ కమిషర్ జి.రవి, పట్టణ, యాడికి సీఐలు హమీద్‌ఖాన్, శంకరరెడ్డి చీమలవాగుపల్లి వద్దనున్న నీటికుంటను పరిశీలించారు. కుంటలో ఏటా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. ఈసందర్భంగా కుంట వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై వారు చర్చించారు.

గార్లదిన్నె: వినాయక మంటపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సాగర్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయరాదన్నారు.

సంక్షిప్త సమాచారం

అరటి గెలల నరికివేత

పుట్లూరు: సూరేపల్లిలో బైనేని రామాంజనేయులు అనే రైతుకు చెందిన అరటి తోటలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అరటి గెలలను నరికి వేయడంతో పాటు పైప్‌లైన్‌ను ధ్వంసం చేశారు. ఉదయాన్నే పొలానికి వెళ్లిన సమయంలో దాదాపు 60కి పైగా అరటి గెలలు నరికివేసి ఉండటం, పైప్‌లైన్‌ను అక్కడక్కడ పగలగొట్టి ఉండటాన్ని గమనించి బాధిత రైతు పోలీసులకు సమాచారం అందించారు. ఆకతాయిల పనై ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గార్లదిన్నె: ముకుందాపురంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. 108 సిబ్బంది వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మునిరెడ్డి శుక్రవారం ఇంటి వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని 108 వాహనం ద్వారా అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియాల్సి ఉంది.

అదనంగా వసూలు చేస్తే లైసెన్సు రద్దు

పామిడి: మీ సేవా కేంద్ర నిర్వాహకులు నిర్ణీత ధర కంటే అధికంగా వసూలు చేస్తే వారి లైసెన్సు రద్దు చేస్తామని డీఎల్‌డీఓ ఆఫీసర్ ఓబుళమ్మ హెచ్చరించారు. శుక్రవారం ఆమె పట్టణంలోని పలు మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె వెంట ఈఓఆర్డీ బీవీ శశికళ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కౌలురైతు ఆత్మహత్య

గుత్తి రూరల్: చెర్లోపల్లిలో కౌలురైతు శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రామాంజనేయులు(51) 4 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని మిరప సాగు చేసేవాడు. ఈ క్రమంలో పంటల సాగుకు తెలిసిన వారి వద్ద సుమారు రూ.15 లక్షలు అప్పులు చేశాడు. మూడేళ్లుగా పంట దిగుబడి రాక అప్పులు పెరిగిపోవడంతో మదన పడేవాడు. శుక్రవారం వేకువజామున కుటుంబసభ్యులు పొలం పనులకు వెళ్లగా ఇంట్లో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న రామాంజనేయులును కుటుంబసభ్యులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బాబయ్య



ఎమ్మెల్యే పెద్దారెడ్డిని సన్మానిస్తున్న బాబయ్య

తాడిపత్రి: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన దూదేకుల బాబయ్య శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.